Place your advertisements on website
https://rajadhanivartalu.com
call us at whatsapp
94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANIVARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కాదే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు
rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 6 సంచిక (Issue) : 353 పేజీలు (Pages) : 4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)
ఆదివారం, 8 - 6 - 2025
94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 స్థాపితం : 2015

## బెంగళూరు తొక్కిసలాట ఘటన.. సీఐడీకి అప్పగింత



**బెంగళూరు:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవం సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందిన ఘటనపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తునకు కర్ణాటక ప్రభుత్వం శనివారం నాడు ఆదేశించింది. వెంటనే రంగంలోకి దిగిన సీఐడీ టీమ్ కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ కార్యాలయానికి వెళ్లి ప్రాథమిక సమా చారాన్ని సేకరిస్తోంది. కాగా, చిన్న స్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటకు నైతిక బాధ్యత వహిస్తూ కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఈఎస్ జైరామ్ తమ పదవులకు శనివారంనాడు రాజీనామా చేసారు. బోర్డు ప్రెసిడెంట్ రఘురామ్ భట్‌కు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. స్టేడియంలో ఈవెంట్ నిర్వహణకు ఆర్‌సీబీని తాము అనుమతించ లేదని పోలీసులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఈఆర్‌సీబీని ప్రధాన నిందితుడిగా పేర్కొంది. దీనితో పాటు ఫ్రాంచైజ్ ఈవెంట్ పార్టనర్ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, స్టేడియం కంట్రోల్ బాధ్యతలపై కేఎస్‌సీఏ పేర్లు కూడా చేర్చారు. ఈ కేసులో అరెస్టు చేసిన నలుగురిని 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశించింది. వీరిలో ఆర్సీబీ మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోసలే కూడా ఉన్నారు. తొక్కిసలాట ఘటన అనంతరం కుబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైంది. దీనిపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైఖేల్ సారథ్యంలో ఏకసభ్య దర్యాప్తు కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిం చింది. మరోవైపు, ఈ ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకుని స్థాయీ నివేదికను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ 10న కేసు విచారణను చేపట్టనుంది.

## కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుదాం.. ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు క్లాస్




**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తు పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. ఇవాళ(శనివారం) తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేల మందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ తర్వాత కూడా ఏపీ వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు సీఎం చంద్రబాబు. అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంత మంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీలు, రాష్ట్ర కమిటీలను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మహిళలను కించపరిస్తే సహించం.. లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్




**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

**లోకేష్ ట్వీట్**

మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్య మంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు. అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు.

**అలాంటి వాళ్లకు తావు లేదన్న మంత్రి**

ఇక తిరుపతిలో ఓ వ్యాపారిని వైసీపీ నేత అనుచరులు బెదిరించిన దృశ్యాలను మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. కూటమి ప్రభుత్వంలో గూండాలు, రౌడీలకు చోటు లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల అరాచక పాలనను భరించలేక ప్రజలు కూకటి వేళ్ళతో పెకలించారని... అయితే ఏడాది గడిచినా వైసీపీ పిల్ల సైకోలు పాత వాసనలు వీడకుండా అక్కడక్కడా దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మంత్రి అన్నారు. తిరుపతిలో మోహనరావు అనే కారు స్పేర్ పార్టుల వ్యాపారి నుంచి వాటాల కోసం వైసీపీ నేత భూమన అభినయ్ అనుచరులు చైతన్య, సాయి, యశ్వంత్ విచక్షణా రహితంగా దాడికి దిగారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రౌడీలు, గూండాలు, సైకోలకు తావులేదన్నారు. అటువంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తుందని హెచ్చరించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి, నిందితులకు శిక్ష పడేలా చూడాలని పోలీసులను కోరుతున్నట్లు మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. వారిని కోరుతున్నాను.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు.. ఎంపీ భరత్ క్లారిటీ

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నంలో ఘనంగా నిర్వహిస్తున్నామని విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి భరత్ తెలిపారు. ఇందుకు అవ సరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతున్నా రని చెప్పారు. విశాఖలో నిర్వహించే యోగాకు ప్రపంచ రికార్డ్ కోసం సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఇవాళ(శనివారం) విశాఖ పట్నంలో ఎంపీ భరత్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సౌత్ కోస్ట్ రైల్వేజోన్‌కి జీఎంని నియమించిందని విశాఖపట్నం ఎంపీ భరత్ వెల్లడించారు. విశాఖ రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్ జరుగుతుందని.. సుమారుగా రూ.500 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. రైల్వే జోన్ పనులు వేగవంతంగా చేస్తున్నామని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో మార్పులు చేస్తున్నామని తెలిపారు. కచ్చితంగా మార్పులు ఉంటాయని వివరించారు. స్టీల్ ప్లాంట్, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించింది వాస్తవమేనని.. అవసరమైన మేరకు కార్మికులను విధుల్లో ఉంచి మిగతా వారిని తొలగిస్తున్నారని వెల్లడించారు విశాఖపట్నం ఎంపీ భరత్. మళ్లీ బ్లాస్ట్, ఫర్నిస్ త్రీ, ప్రారంభిస్తారని.. అవసరమైతే ఆ సమయంలో కొంతమందిని విధుల్లోకి తీసుకునే అవకాశం ఉందని విశాఖపట్నం ఎంపీ భరత్ తెలిపారు. మంచి సామర్థ్యం ఉన్న కార్మికులను కూడా తొలగించే అవకాశం ఉందని.. ఈ



విషయాన్ని మరోసారి పరిశీలిం చాలని యాజమాన్యం ఇప్పటికే చెప్పిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ని లాభాల బాటలోకి తీసుకువచ్చేందుకు కార్మికులు, యాజమాన్యం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని విశాఖపట్నం ఎంపీ భరత్ పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ బలోపేతం: చిరంజీవి రావు**

ఎన్డీఏ సమావేశం ఈ నెల 12వ తేదీన జరుగనున్నదని.. ఇందు కోసం ఏర్పాట్లు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ డాక్టర్. వేపాడ చిరంజీవిరావు తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థనూ మరింత బలోపేతం చేస్తున్నామని చిరంజీవిరావు వెల్లడించారు.

## సోనియాగాంధీకి అస్వస్థత




సిమ్లా: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారంనాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. సోనియాగాంధీ ఆసుపత్రిలో చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సం దర్భంగా కనిపించారు.

## తిరుమలలో భక్తుల రద్దీ.. దర్శనానికి ఎంత సమయం పడుతోందంటే



**తిరుపతి, (రాజధాని వార్తలు):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరు మలలో నిరంతరం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఇక వారాంతాలు, సెలవుల్లో అయితే ఆ సంఖ్య మరింత పెరుగుతుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తిరుమలకు వస్తుంటారు. ఇప్పుడు మరో వారంలో స్కూళ్లకు సెలవులు ముగియనున్నాయి. దీంతో చాలా మంది శ్రీనివాసున్ని దర్శించు కునేందుకు తిరుమల బాటపట్టారు. దీంతో తిరుమల కొండపై భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోయింది. శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. వారాంతపు సెలవు, స్కూళ్ల రీఓపెన్ ఉండటంతో భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. దీంతో అలిపిరి టోల్ గేట్ వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తమ పిల్లలు చదువుల్లో ఉత్తీర్ణత సాధించాలని, తిరుమల కొండకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని భక్తులు మొక్కుకుంటారు. దీంతో ఆ మొక్కులు తీర్చుకునేందుకు సెలవులు కూడా కలిసి రావడంతో పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ట్యాక్సీలు, తమ తమ సొంత వాహనాల్లో భక్తులు శ్రీవారి కొండకు రావడంతో అలిపిరి వద్ద తీవ్రమైన రద్దీ ఏర్పడింది. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు టీటీడీ ఉన్నతాధికారులు అలిపిరి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీ మాత్రం విపరీతంగా ఉంది. అటు తిరుమలలో భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇక భక్తుల రద్దీ నేపథ్యంలో శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 20 గంటల సమయం పడుతోంది. ఉచిత సర్వదర్శనానికి అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో పాటు బయట శిలాతోరణం వరకు క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. టైంస్లాట్ దర్శనానికి 5 గంటల సమయం పడుతుండగా, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. ఇక నిన్న (శుక్రవారం) శ్రీవారిని 72,174 మంది భక్తులు దర్శించుకున్నారు. అలాగే 35,192 మంది భక్తులు తలనీలాలు ఇచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి హుండీ ద్వారా రూ.2.88 కోట్ల ఆదాయం వచ్చింది.

# గంగమ్మకు భక్తి శ్రద్ధలతో సారె సమర్పించిన ఆర్యవైశ్యులు





**తిరుచానూరు, (రాజధాని వార్తలు):** తిరుచానూరు గంగమ్మ జాతర సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్యవైశ్యులు శ్రీ పద్మావతి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సేవా సమాజం ఆధ్వర్యంలో సారెను అమ్మవారికి సమర్పించి, పొంగలి నైవేద్యం నివేదించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తానుకొండ సతీష్ కుమార్ మాట్లాడు తూ అమ్మవారికి సారే సమర్పించే ఆనవాయితీ మొట్ట మొదటిసారిగా ప్రారంభించామని ప్రతిసారి ఈ ఆనవాయితీ కొనసాగిస్తామని అన్నారు.

అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్, కోశాధికారి రవి, మహిళామండలి అధ్యక్షురాలు కుమారి, మహిళా కిరణాల అధ్యక్షురాలు రమ్య, యువ కిరణాల అధ్యక్షుడు కళ్యాణ్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి సేవలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుచానూరు, (రాజధాని వార్తలు):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తుడా ఛైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి శుక్రవారం నాడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న తుడా ఛైర్మన్, టీటీడీ ఎక్స్ అఫీషియో డాలర్స్ దివాకర్ రెడ్డికి ఆలయ డిప్యూటీ ఈవో పి హరింద్రనాథ్, ఆలయ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆయన ముందుగా ఆలయ ధ్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీ పద్మా వతి అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో రుత్వికులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సంద ర్భంగా తుడా ఛైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తుడా పరిధిలో ఉన్న తిరుచానూరును సైతం రాబోయే కాలంలో మరింత అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడే విధంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తనకు తుడా ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. అంతకముందు తిరుచా నూరు టిడిపి ముఖ్య నాయకులు ఆలయం ముందు డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

# వైభవంగా అర్జునుని తపస్సు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఏర్పేడు మండలంలోని పాతవీరా పురం గ్రామంలో జరుగుచున్న 51వ శ్రీకృష్ణ శ్రీ ద్రౌపతి ధర్మరా జుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జునుని తపస్సు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల ప్రజలు, మహిళలు అశేష జన వాహిని మధ్య అర్జునుని తపస్సు జరిగింది. సంతానం లేని మహిళలు తపస్మానుచుట్టు ఒక్క పొద్దులతో వరపడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, మాజీ జడ్పిటిసి ముని రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, ఆలయ ఛైర్మన్ కొంగర కృష్ణారెడ్డి, ఆలయ పూజారి రవి, కాయం దొరస్వామి, కావాలి బాలాజీ, మనోహర్, పాతగుంట మాధవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మలేరియా కేసులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి : సహాయ మలేరియా అధికారి నాగార్జున





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని కోటమిట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రామిరెడ్డి స్ట్రీట్ సచివాలయంలోని మలేరియా కేసు ప్రబలిన ప్రాంతంలో లార్వా సర్వే, పిడిపి, వర్స్బ, ఫీవర్ సర్వే మరియు ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ కార్యక్రమాలను సహాయ మలేరియా అధికారి వి. నాగార్జున రావు పరిశీలించారు.

ఆ ప్రాంతంలో దోమ లార్వాను సేకరించి లార్వా పెరుగుదలను ప్రదర్శన ద్వారా చూపించారు. సీజన్ మారుతున్న దృష్ట్యా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఫ్రైడే విధిగా పాటించాలని, తద్వారా కీటక జనిత వ్యాధులు ప్రబల కుండా చూసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ జూన్ నెలలో జరిగే మలేరియా మాసోత్సవాల సందర్భంగా ఈ ప్రాంతంలో మలేరియా వ్యాధి గురించి నివారణ చర్యల గురించి ఆరోగ్య సిబ్బంది తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఎస్‌యుఓ సాంసన్ బాబు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా అవార్డుకు ఎన్నికైన లుంబిని విద్యార్థులు






















**చేజర్ల, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ 2025 ఫలితాలలో చేజర్ల లుంబిని విద్యాలయం విద్యార్థులు అత్యధికంగా ఏడు మంది ప్రతిభా అవార్డుకు ఎంపిక అవడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు సాధించిన వారిలో ఎస్.కె.అఫ్రీన్ తాజ్, ఉడత అనూష, ఎం.లహరి, వి.వెంకట సాయి చరణ్ రెడ్డి, ఎన్. నిఖిత, ఎం.సాయి రోహిత, ఎస్.విద్యా స్వరూపిణి ఉన్నారు. వీరికి ఈనెల 9వ తేదీన జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతుల మీదుగా వీరు ప్రతిభా అవార్డులు అందుకోనున్నారు.

# పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి సభను జయప్రదం చేయండి

## - డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి సభను జయప్రదం చేయండని డిసిసి అధ్యక్షులు బాల గురువం బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీకాళహస్తి నియోజక వర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు జిల్లాల పర్యటనలో భాగంగా జూన్ 13 శుక్రవారం తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శ్రీకాళహస్తి నియోజకవర్గంలిని ఆర్ జి ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్ర రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సభలో పాల్గొంటారని,ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో విచ్చేసి సభను జయప్ర దం చేయవలసిందిగా కోరుతూ వున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్, ఎంకే మని, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరిముల్లా, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకుతోట రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు




సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షు లు నవీన్, తొట్టంబేడు మండల ఉపాధ్యక్షులు నాగరాజు, పిచ్చ టూరు మండల అధ్యక్షులు తిరుమల, నాగలాపురం యువజన అధ్యక్షులు షణ్ముగం, సులూరుపేట బీసీ అధ్యక్షులు జానకి రామయ్య, చందు, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో తుడా ఛైర్మన్



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుచానూరు పద్మావతి అమ్మవారిని తుడా ఛైర్మన్, టీటీడీ బోర్డు ఎక్స్ అఫీషియో మెంబర్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు, దివాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు మిత్రుడు టాక్ ఆఫ్ ది టౌన్ అధినేత మునిరామ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితుల వేద ఆశీర్వాదం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అనంతరం ఆలయం వెలుపల పలువురు స్థానికులు, కూటమి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మిత్ర కిట్స్ పరిశీలించిన ఎడ్యుకేషన్ డైరెక్టర్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాష్ట్ర అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, జిల్లా నోడల్ అధికారి బి ప్రతాప్ రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లను పరిశీలించారు. ఈరోజు గురువారం సామర్లకోట మండలం స్టాక్ పాయింట్‌లో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండల స్టాక్ పాయింట్ నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థి మిత్ర కిట్లు సరఫరా జరిగిందా లేదా అనే విషయాన్ని ఆయన పరిశీలించి మండల విద్యా శాఖాధికారులను ప్రశ్నించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 పి పుల్లయ్య, జిల్లా సీఎంఓ చామంతి నాగేశ్వరరావు, జిల్లా ఏఎస్ఓ జోగి రెడ్డి, ఆఫీస్ సిబ్బంది, సీఆర్పీలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# మహేష్-రాజమౌళి.. లిస్టులోకి మరో పవర్ ఫుల్ స్టార్!




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'SSMB29' సినిమా భారీ అంచనాలను రేకెత్తిస్తోన్న విషయం తెలిసిందే. ఈ యాక్షన్ అడ్వెంచర్ డ్రామా రూ. 1000 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుందని, భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ఖరీదైన చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని సమాచారం. అలాగే సినిమా ఆఫ్రికా అడవుల నేపథ్యంలో సాగే ఇండియానా జోన్స్ స్టైల్ కథతో రూపొందుతోందని, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఇదివరకే హింట్ ఇచ్చారు. ఇక సినిమా 2026లో విడుదల కానుందని అంచనాలు ఉన్నాయి. మహేష్ బాబు ఈ సినిమా కోసం జర్మనీలో ట్రెక్కింగ్ శిక్షణ తీసుకున్నాడు, హాలీవుడ్ యాక్టర్‌లు కూడా ఈ చిత్రంలో భాగం కావచ్చని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక రాజమౌళి ఈ సినిమాను ఒక గ్లోబల్ ఫ్రాంచైజీగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాడని, అందుకోసం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, 'SSMB29'లో ఒక కీలక పాత్ర కోసం బాలీవుడ్ నటుడు మాధవన్‌ను ఎంపిక చేశారని తెలుస్తోంది. ఈ పాత్ర గురించి ఇంకా వివరాలు బయటకు రాలేదు, కానీ ఈ పాత్ర మహేష్ బాబు క్యారెక్టర్‌తో క్లోస్‌లి కనెక్ట్ అవుతుందని టాక్ నడుస్తోంది. రాజమౌళి ఈ సినిమాలో మాధవన్‌ను ఒక ఇంటెన్స్ విలన్ లేదా మెంటార్ రోల్‌లో ఉపయోగించే అవకాశం ఉందని అభిమానులు ఊహిస్తున్నారు. మాధవన్ గతంలో 'రాకెట్రి'లాంటి సినిమాల్లో తన నటనతో మెప్పించాడు. ఈ సినిమాలో ఆయన భారతీయ సంస్కృతి, పురాణాలను ఆధారం చేసుకుని రూపొందుతున్న కథలో భాగం కావడం ఆసక్తికరంగా మారింది. రాజమౌళి ఈ సినిమాలో హాలీవుడ్ టెక్నాలజీ, భారతీయ కథానికలను కలపడం వల్ల మాధవన్ పాత్ర ఆకర్షణీయంగా ఉంటుందని అంటున్నారు. ఇక ఈ సినిమా భారీ VFX, యాక్షన్ సన్నివేశాలతో గ్లోబల్ స్థాయిలో విడుదల కానుంది. మాధవన్‌ను ఎంపిక చేయడం ఈ సినిమాకు మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే పృథ్వీరాజ్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నట్లుగా క్లారిటీ వచ్చింది. ఇక ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా ఫైనల్.అయ్యింది. అయితే ఇంతవరకు జక్కన్న మాత్రం అఫీషియల్ క్లారిటీ అయితే ఇచ్చింది లేదు. మరి సినిమాకు సంబంధించిన సాలిడ్ అప్డేట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

# స్పిరిట్ మూవీ.. దీపిక అండ్ టీమ్ అసలు బాధ అదా?




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. ముఖ్యంగా స్పిరిట్ మూవీతో హాట్ టాపిక్‌గా మారింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో రూపొందుతున్న ఆ సినిమాలో దీపికను హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్లు ఎప్పటి నుంచి టాక్ వచ్చింది. కానీ ఆమెను తప్పించి యంగ్ అండ్ క్రేజీ బ్యూటీ త్రిప్తి డిమ్రీని రంగంలోకి దించారు సందీప్ వంగా. ఆ సమయంలో మూవీ స్టోరీ లీక్ చేస్తున్నారని ఆయన సోషల్ మీడియాలో మండిపడ్డారు. డర్టీ పీఆర్ గేమ్స్ అని కామెంట్ చేశారు. ఇదేనా ఫెమినిజమ్ అని దీపికను ఇండైరెక్ట్‌గా క్వశ్చన్ చేశారు. ఏం చేసుకున్నా పర్లేదు.. మొత్తం స్టోరీ లీక్ చేసుకోమని వార్నింగ్ ఇచ్చారు. సందీప్ వంగా పోస్ట్ తర్వాత అసలేం జరిగిందోనని అంతా మాట్లాడుకున్నారు. అయితే దీపిక అనేక కండిషన్స్ పెట్టిందని టాక్ వినిపించింది. ఒక బిడ్డకు ఇటీవల తల్లి అయిన దీపిక రోజుకు తక్కువ గంటలు మాత్రమే పనిచేస్తాననడం, ఎక్కువ పారితోషికం కూడా అడగడంతో సందీప్ ను ఆమెను తప్పించారని వార్తలు వచ్చాయి. అయితే దీపిక కండీషన్స్ పై డిస్కస్ చేయొచ్చని, అంతే గానీ స్టోరీ లీక్ చేయడం కరెక్ట్ కాదని అనేక మంది అభిప్రాయపడ్డారు.

అదే సమయంలో ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్టోరీ లీక్ చేయడం వెనుక అసలు కారణం.. త్రిప్తి డిమ్రీని ఫిమేల్ లీడ్‌గా ఫిక్స్ చేయడమేనని అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. ప్రభాస్‌తో యంగ్ బ్యూటీ స్క్రీన్‌ను పంచుకుంటుందని ఆమె అంగీకరించ లేకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇప్పుడు ఆ విషయం వైరల్‌గా మారడంతో.. ఇది అస్సలు కరెక్ట్ కాదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. యంగ్ బ్యూటీస్‌ను ఎం కరేజ్ చేయాలని.. అంతే గానీ ఇలా అస్సలు అంగీకరించ కుండా ఉండకూడదని అభిప్రాయపడుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. త్రిప్తి డిమ్రీతోపాటు మరో ఇద్దరు ముద్దుగుమ్మలు కూడా నటిస్తున్నారని తెలుస్తోంది. హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ అందిస్తున్నారు. బాలీవుడ్ బడా నిర్మాత భూషణ్ కుమార్ రూ.300 కోట్ల బడ్జెట్‌తో నిర్మించనున్నారు. మరి సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో వేచి చూడాలి.

# బాబోయ్ రుక్మిణి డిమాండ్ ఈ రేంజ్‌లోనా..?



కన్నడ భామ రుక్మిణి వసంత్ వెంట దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారు. కన్నడలో ఆమె నటించిన సప్త సాగరాలు దాటి సినిమా సక్సెస్ అయ్యింది. ఆ సినిమా తెలుగు, తమిళ భాషల్లో కూడా డబ్ అయ్యి ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ రుక్మిణి ప్రేమలో పడిపోయారు. మన ఆడియన్స్ రుక్మిణి మీద చూపిస్తున్న అటెన్షన్ చూసి ఇక్కడ సినిమాల్లో ఆమెను తీసుకుంటున్నారు. ఐతే నిఖిల్‌తో ఆల్రెడీ అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది రుక్మిణి. ఆ సినిమా ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్‌లో రుక్మిణి నటిస్తుందని తెలుస్తుంది. ఈ సినిమాతో అమ్మడు కచ్చితంగా టాప్ రేంజ్‌కి వెళ్లే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. తెలుగు పాన్ ఇండియా సినిమాల్లో నటించే భామలకు ఇతర భాషల్లో కూడా ఒక రేంజ్ డిమాండ్ ఏర్పడుతుంది. ఇదే క్రమంలో రుక్మిణి వసంత్‌కి కూడా మంచి డిమాండ్ ఏర్పడిందని అంటున్నారు. తారక్ సినిమాకు ఇలా సెలెక్ట్ అయ్యిందో లేదో అల్లు అర్జున్ సినిమాకు ఆమెను తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు.

అట్లీ అల్లు అర్జున్ కాంబోలో రాబోతున్న సినిమాలో రుక్మిణి నటిస్తే మాత్రం తప్పకుండా అమ్మడికి మరింత పాపులారిటీ వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. అందుకే డిమాండ్‌ని గుర్తించిన రుక్మిణి సినిమాలకు తను తీసుకునే రెమ్యునరేషన్‌ని కూడా పెంచేసిందని తెలుస్తుంది. సినిమాకు మొన్నటిదాకా కోటికి అటు ఇటుగా తీసుకునే రుక్మిణి వసంత్ ఇప్పుడు 3, 4 కోట్లు దాకా అడుగుతుందని తెలుస్తుంది. రుక్మిణి వసంత్ ఫ్యాన్స్‌కి మాత్రం ఆమె చేస్తున్న సినిమాలు చూసి సూపర్ హ్యాపీగా ఉన్నారు. రుక్మిణి నుంచి రాబోతున్న సినిమాలన్నీ కూడా సూపర్ బజ్‌తో వస్తున్నాయి. ఈ బజ్‌కి తోడు ఒక్క హిట్టు పడితే మాత్రం రుక్మిణిని ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు. రుక్మిణి వసంత్ కూడా సౌత్‌లో తను చేస్తున్న సినిమాలతో టాప్ లీగ్‌కి వెళ్లాలని చూస్తుంది. ఐతే అమ్మడు మిగతా సినిమాల్లో బిజీ అవ్వడం వల్ల కన్నడలో వస్తున్న ఆఫర్లను కాదని చెప్పాల్సిన పరిస్థితి వస్తుందట. కన్నడ నుంచి వచ్చిన రష్మిక నేషనల్ క్రష్ కాగా ఆమె తర్వాత రుక్మిణి కూడా నేషనల్ లెవెల్‌లో అదరగొట్టేలా ఉందని చెప్పొచ్చు.

# భవతీ భిక్షాందేహి... ఇదేం టైటిల్ మావ?



సినిమా విజయంలో టైటిల్ పాత్ర అత్యంత కీలకం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మధ్య కాలంలో ఫిల్మ్ మేకర్స్ చాలా తెలివిగా ఆలోచించి మరీ సినిమాలకు టైటిల్స్‌ను పెడుతున్నారు. మరికొందరు పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయడం కోసం అన్ని భాషలకు సూట్ అయ్యే విధంగా ఒకే టైటిల్‌ను ప్లాన్ చేస్తున్నారు. ఈ మధ్య పాన్ ఇండియా టైటిల్స్ కామన్ అయ్యాయి. థియేట్రికల్ రిలీజ్ కాకున్నా ఓటీటీ స్ట్రీమింగ్ అయిన సమయంలో అయినా టైటిల్ విషయంలో ఇబ్బంది ఉండకూడదు అనే ఉద్దేశంతో అన్ని భాషలకు కామన్‌గా ఉండే విధంగా టైటిల్‌ను ఖరారు చేస్తున్నారు. అయితే పూరి జగన్నాథ్ తన కొత్త సినిమాకు అనుకుంటున్న టైటిల్ అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. విజయ్ సేతుపతి, టబు ముఖ్య పాత్రల్లో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాకు 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. బిచ్చగాడుని ఇంగ్లీష్‌లో బెగ్గర్ అంటారనే విషయం తెల్సిందే. తెలుగులో బెగ్గర్ టైటిల్ ఓకే కానీ, తమిళ్‌లో ఇంగ్లీష్ టైటిల్‌కి ఎక్కువ రీచ్ ఉండదు. అంతేకాకుండా తమిళనాడులో సినిమాల టైటిల్ విషయంలో చాలా స్ట్రిక్ట్‌గా వ్యవహరిస్తూ ఉంటారు. అందుకే బెగ్గర్ కాకుండా మరేదైనా టైటిల్‌ను పెట్టాలని విజయ్ సేతుపతి సూచించాడట. అందుకే బెగ్గర్ కాకుండా అన్ని భాషలకు సెట్ అయ్యే విధంగా భవతీ భిక్షాందేహి అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ టైటిల్‌తోనే తెలుగు, తమిళ్‌లో విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. కథకు తగ్గట్లుగా ఈ సినిమా బెగ్గర్ చుట్టూ తిరుగుతుందట. అందుకే ఈ టైటిల్‌ను ఖరారు చేసి ఉంటారు అంటున్నారు. విజయ్ ఆంటోనీ హీరోగా బిచ్చగాడు, బిచ్చగాడు 2 సినిమాలు వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమాలు విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో అదే కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ సినిమా సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. భవతీ భిక్షాందేహి సినిమా టైటిల్ విషయంలో మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు ఇదేం టైటిల్ మావ అంటూ మీమ్స్ చేస్తూ ఉంటే, మరికొందరు మాత్రం పూరి డిఫరెంట్‌గా ఆలోచిస్తున్నాడు అంటున్నారు. విజయ్ సేతుపతితో పాటు ఈ సినిమాలో టబు కీలక పాత్రలో నటించబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా పెరిగాయి. మొన్నటి వరకు ఈ సినిమాలో మరో బాలీవుడ్ బ్యూటీ రాధిక ఆప్టే సైతం కీలక పాత్రలో నటించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కానీ తాను ఈ సినిమాలో నటించడం లేదని రాధిక ఆప్టే ప్రకటించింది. టబు కాకుండా ఈ సినిమాలో మరో హీరోయిన్ ఉండే అవకాశం ఉంది. ఆ హీరోయిన్ ఎవరు అనేది షూటింగ్ ప్రారంభం తర్వాత క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ మధ్య నివేదా థామస్ పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ ఈ సినిమా మేకర్స్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. పూరి గత చిత్రాలు లైగర్, డబుల్ ఇస్మార్ట్ బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అందుకే ఈ సినిమాపై చాలా అంచనాలను ఆయన ఫ్యాన్స్ పెట్టుకున్నారు. మరి ఫలితం ఎలా ఉంటుందో అనేది చూడాలి.

# అప్రమత్తతతో సైబర్ నేరాల అదుపు చేయవచ్చు - ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్టు : జిల్లా ఎస్పీ వెల్లడి





**కాకినాడ, (రాజధాని వార్తలు):** సైబర్ నేరాలు, మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ సూచించారు. ఇటీవల మ్యాల్ బ్యాంక్ అకౌంట్స్ ఉపయోగించి సుమారు రూ. 9 కోట్ల సైబర్ నేరాలకు పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశామని వివరించారు. కాకినాడ మరియు సామర్లకోట ప్రాంతాల్లో సుమారు 50 మంది వరకు సైబర్ నేరాల బాధితులు ఉన్నట్లు, కర్ణాటక బ్యాంకు, హెచ్డిఎఫ్సీ, ఐడిబిఐ, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులలో ఇప్పటికి 48 అకౌంట్లు గుర్తించామన్నారు. మొత్తం 48 ఎకౌంట్లో సుమారు 9 కోట్ల రూపాయల నగదు అక్రమ లావాదేవీలు జరిగినట్లుగా గుర్తించడమైనదని తెలిపారు. బెంగళూరు దుబాయ్ కేంద్రాలుగా ఈ సైబర్ నేర కార్యకలాపాలు జరిపినట్లు నిర్ధారణ అయిందన్నారు. సైబర్ నేరం కేసుపై కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు. కాకినాడ సాంబమూర్తి నగర్ కు చెందిన కర్రా లోవకృష్ణ అనే అతను తన స్నేహితుల ద్వారా పరిచయమైన నార్ని సతీష్ చంద్ర అనే సతీష్ ద్వారా జనవరి 31న కాకినాడ 1వ పట్టణ లా & ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కర్ణాటక బ్యాంకులో అకౌంట్స్ ఓపెన్ చేయించినట్లు, బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేస్తే ఎకౌంటు ద్వారా లోన్లు ఇప్పిస్తానని, ప్రతినెల ఐదువేల రూపాయలు ఇప్పిస్తానని అతని స్నేహితులకు బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించినట్లు, తనకు బ్యాంకు ఎకౌంటుపై సరియైన అవగాహన లేనందున బ్యాంక్ పాస్ బుక్, ఏటీఎం కార్డ్, సెల్ సిమ్ కార్డ్, చెక్ బుక్ ఒక కిట్టుగా భావించి అతనికి ఇచ్చినట్టు మరియు తన స్నేహితులు కూడా అదే విధంగా ఇచ్చినట్టు కొన్ని రోజులు గడిచిన పిదప అతనిని ఎన్నిసార్లు అడిగినా లోన్లు రావడం లేదు మరియు డబ్బులు కూడా ఇవ్వనందున అనుమానంపై సతీష్ చంద్రను అడగగా సరైన సమాధానం చెప్పనందున కర్ణాటక బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా తన అకౌంట్ నందు సుమారు 50 లక్షల రూపాయల నగదు అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించి భయంతో సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కాకినాడ ఎస్డీపివో మనీష్ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక టీమ్‌లుగా కాకినాడ వన్ టౌన్ లాండ్ ఆర్డర్ సిఐ నాగ దుర్గరావు, కాకినాడ క్రైమ్ సీఐ వి.కృష్ణ, పెద్దాపురం క్రైమ్ సీఐ ఆర్.అంకబాబులతో దర్యాప్తు చేశామన్నారు. డబ్బులు ఇస్తామని ఆశ చూపి, మీ పేరు మీద బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చెయ్యండి అని ఎవరైనా అడిగిన, డబ్బులకు ఆశపడి బ్యాంక్ అకౌంట్‌లో చేయవద్దని తెలిపారు. ఈజీ మనీకి ఆశపడి, ఆ విధంగా ఓపెన్ చేసిన అకౌంట్లో పై సైబర్ నేరాలకు పాల్పడినట్లయితే, మీరు సైబర్ నేరాలకు పాల్పడిన వారిలో భాగస్వాములు అవుతారని హెచ్చరించారు. ప్రజలను ఎవరైనా వ్యక్తులు డబ్బులు ఇస్తామని మోసపూరిత మాటలు చెప్పి అకౌంట్స్ ఓపెన్ చేయమని గానీ లేదా బ్యాంక్ అకౌంట్ సమాచారాన్ని అడిగిన గాని ఇవ్వవద్దని, ఇలాంటివి మీ దృష్టికి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు. సైబర్ నేరాలకు పాల్పడితే జీవితం మొత్తం ప్రమాదంలో పడుతుందని తెలిపారు. మీ ఖాతా ఉపయోగించి అక్రమ లావాదేవీలు జరిగితే పోలీసులు ముందుగా మిమ్మల్ని విచారిస్తారన్నారు. సైబర్ నేరాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, అవగాహన పెంచుకోవాలని కోరారు. కావున ప్రజలు సైబర్ నేరగాళ్ల మరియు మోసగాళ్ల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండి,పోలీసులు యొక్క సేవలు, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 వినియోగించుకోవాలని ఎస్పి జి.బిందు మాధవ్ తెలియపరిచారు.

# ఘనంగా సత్తెమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు





**మండపేట/సామర్లకోట, (రాజధాని వార్తలు):** మండపేట నియోజకవర్గం ఎదురుపాక గ్రామంలో సత్తెమ్మ తల్లి జాతర ఉత్సవాలు, అన్నదానం కార్యక్రమాలు ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్ట పూజల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ దంపతులు, మాజీ మంత్రివర్యులు మరిడాని రంగారావులు ముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త మాచవరపు సత్యనారా యణ, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక అభిషేక పూజలతో అత్యంత శాస్త్రోక్తంగా జరిపించారు. పూజల అనంతరం ఆలయం వద్ద మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కాగా ఈ సందర్భంగా సామర్లకోటకు చెందిన రాష్ట్ర నాయకులు ఆదపరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీవీజీ కుమార్ దంపతులు, మాజీ మంత్రి రంగారావులను ఘనంగా సన్మానించి గౌరవించారు.

అలాగే ఈ పూజల్లో 93 కులాల బిసి సంఘ అధ్యక్షులు మాచిరెడ్డి భాస్కార గణేష్, నాయకులు సిరిపురపు శ్రీనివాస్, నౌడు వెంకట రమణ, రొంగల అప్పాజీ, అల్లు శంకర్రావు, మడతని మూర్తి, కర్రి శ్రీను, రెడ్డి శ్రీనులకు ప్రత్యేక సత్కార కార్యక్రమాలు చేపట్టారు. ఇంకా జాతర ఉత్సవాల్లో జిల్లా నలుమూలల నుంచి వెలమ సంఘాల నాయకులు, ఆలయ కమిటీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ ఆలయంలో చండీ హోమం కనకదుర్గమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన




**అన్నవరం, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్రపాలకురాలిగా విరాజిల్లుతున్న వనదుర్గమ్మ, కనకదుర్గమ్మ ఆలయాలలో శుక్రవారం చండీ హోమం, లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అమ్మవారిని వివిధ రకాల సుగంధ భరితమైన పుష్పాలతో సుందరంగా అలంకరించి, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వేద పండితులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, అమ్మవార్లకు విఘ్నేశ్వర పూజ, పుణ్యహావాచనం శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూలమంత్ర జపములు, నవగ్రహజపములు, సూర్య నమస్కారములు, దేవి స్తోత్రం నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి, నిర్వహించారు. అలాగే కొండ దిగువ తొలి పావంచాల వద్ద ఉన్న శ్రీ కనుక దుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం, లక్ష కుంకుమార్చన, శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు వేద ఆశీర్వచనం అందించగా తీర్ద ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, విద్యుత్ డిఈఈ విశ్వనాదుల సత్యనారాయణ, ఆలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం మరియు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరప మండలంలో ఎమ్మెల్యే పంతం నానాజీ పర్యటన

## - కూరాడ కాలవ డ్యామ్ వద్ద ఇనుప గేట్ ఏర్పాటుపై సమీక్ష





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలంలో పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే పంతం నానాజీ శుక్రవారం కూరాడ కాలవ డ్యాం ప్రాంతాన్ని సందర్శించారు. సంపర బోది నుండి వెళ్లే కాలవ వద్ద ఉన్న చక్కడ్యామ్ గేట్ పూర్తిగా పాడైపోవడంతో, కూటమి మండల నాయకుల విజ్ఞప్తి మేరకు అక్కడ కొత్తగా ఇనుప గేట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ స్వయంగా ప్రదేశాన్ని పరిశీలించి, ఏర్పాటు చేసిన గేట్ పనితీరును వివరంగా సమీక్షించారు. కాలవ గేటు మార్పు వల్ల నీటి నిల్వ, సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా రైతులకు ఉపశమనం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తరపు మండల కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, స్థానిక రైతులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాడి అభిమాన సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మల్లాడి కృష్ణారావు 62వ పుట్టినరోజు వేడుకలు



**యానాం, (రాజధాని వార్తలు):** యర్ర గార్డెన్స్‌లో మల్లాడి అభిమాన సంఘం ఆధ్వర్యంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 62వ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో మల్లాడి కృష్ణారావు, ఉదయలక్ష్మి దంపతులతోపాటు ఆయన కుమారుడు వంశీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సభ వేదిక వద్దకు అభిమానులు కోలాటం నృత్యా లతో, పుష్పాలతో ఆపూర్వ రీతిలో మల్లాడి కృష్ణారావుని స్వాగతం పలికారు. మల్లాడి కృష్ణారావు రాజకీయం ఒక్క యానాం సీటుతో ఉండదని, రాబోయే ఎన్నికలలో పుదుచ్చేరిలోని ఐదు ప్రాంతాల నుండి ఎమ్మెల్యేలను గెలిపించే విధంగా ఉంటుందని తన నిర్ణయాన్ని చెప్పారు. యానాం నియోజకవర్గంలో 36 సంవత్సరాలుగా నీతి నిజాయితీగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని అన్నారు. కుల మతాలకు అతీతంగా యానాం ఊరి కోసం పనిచేసే నిజాయితీపరుడిని రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని పురుచ్చేది ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. కోట్లాది రూపాయలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అనేక అభివృద్ధి పనులను యానాం నియోజకవర్గంలో పూర్తి చేసినట్లు తెలిపారు. తనను నమ్ముకున్న వాళ్లకు అన్ని విధాల అండగా నిలుస్తానని, రాబోయే రోజులలో యానాం నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో చేయనున్న అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టులు గురించి ప్రజలకు వివరించారు. యానంలో ప్రసిద్ధి చెందిన శ్రీ భూ నమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకుని ఎంతో కొంత తమ వంతు సహాయాన్ని ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలందరినీ అలరించాయి.

# మానసిక ప్రశాంతతకు యోగా దోహదం

## - సామర్లకోటలో 12 వందల మందితో యోగా శిబిరం





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మానసిక ప్రశాంతతకు యోగా దోహదపడుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు అన్నారు. పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం ఆయుష్, టూరిజం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప, కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు ప్రారంభించారు. ప్రాచీన కాలం నుండి యోగ విద్య కొనసాగుతూ వస్తుందని, నేడు ప్రపంచ దేశాలకు యోగా అందించిన ఘనత భారతీయులకే దక్కిందని ఎమ్మెల్యే చినరాజప్ప అభివర్ణించారు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. కాగా సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య, దేవాదాయ అధికారుల పిలుపుతో సామర్లకోట, పెద్దాపురం పట్టణాల పరిధిలోని 1200 మంది ప్రజలు నాయకులు పాల్గొని యోగాసానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీశ్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, వల్లూరి దొరబాబు, మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య, భీమేశ్వరాలయ అధికారి బళ్ళ నీలకంఠం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడిలు, ఆయుష్, టూరిజం శాఖల అధికారులు శిబిరంలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా నగర పాలక సంస్థ పార్కులో మూడు రోజుల యోగ శిక్షణ తరగతులు



**కాకినాడ, (రాజధాని వార్తలు):** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ పేర్కొన్నారు. యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ 13వ డివిజన్ రెవెన్యూ కాలనీలోని నగర పాలక సంస్థ పార్కులో మూడు రోజుల యోగ శిక్షణ తరగతులు అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గురువారం నిర్వహించిన యోగ శిక్షణ తరగతులకు కాలనీ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని యోగా శిక్షణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులపాటు యోగ ఆంధ్ర పేరిట యోగా శిక్షణాలు నిర్వహించడం జరుగుతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి యోగ యొక్క ప్రాముఖ్యతను తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుమేరకు కాకినాడ సిటీలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సారధ్యంలో యోగా ఆంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడంతో పాటు ప్రతి వార్డులోని యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఆయా వార్డుల ప్రజలకు యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పడం జరుగుతుందని అన్నారు. గురజనాపల్లి ఆయుష్ డిపార్ట్మెంట్ యోగా గురువు పి.లోవరాజు మాట్లాడుతూ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల నేపథ్యంలో యోగా అనేది ప్రతిఒక్కరికీ ఎంతో అవసరం అని, ప్రపంచ్ మొత్తం యోగా యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కాలనీ ప్రెసిడెంట్ పరిమి వీరభద్రరావు, మంగ వెంకట్రావు, ఆకేటి గోవిందు, భాష, అడపా గోవిందు, జగన్, చంద్రరావు, అబ్బాయి, 13వ వార్డ్ A మరియు B సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan